# కష్ట కాలంలో కాంగ్రెస్ పార్టికి అండగా నిలిచినవారికే టికెట్లు : పార్టిజిల్లా ప్రధాన కార్యదర్శిమద్దిలేటి



**కోవెలకుంట్ల,పిబ్రవరి 17,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టిని నమ్ముకుని కష్టకాలంలో కూడా కాంగ్రెస్ జెండా మోసిన వారికే ఎన్నికల్లో టికెట్లు పార్టి కేటాయిస్తుందని కాంగ్రెస్ పార్టి నంద్యాల జిల్లా ప్రదాన కార్యదర్శి డాక్టరు గార్లపాటిమద్దిలేటి అన్నారు. శనివారము కోవెలకుంట్ల పట్టణంలోని కాంగ్రెస్ పార్టి కార్యాలయంలో బనగానపల్లె పార్టి సమన్వకర్త బాలుయాదవ్‌తో కలిసి విలేకర్లతో మాట్లాడారు. నంద్యాల జిల్లా అద్యక్షులు లక్ష్మినరసింహయాదవ్ అదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని నియోక వర్గాల్లో అభ్యర్థులపై ఎక్వరీ చేపట్టామన్నారు. అలాగే రాబోవు ఎన్నికల్లో టికెట్ల కోసం ఎంతో మంది ముందుకు వస్తున్నారు. కాని అదినుండి పార్టిని నమ్ముకున్న వారికి ముందుగా న్యాయం చేసిన తర్వాతనే కొత్తంగా వచ్చిన వారికి గురించి అలోచిస్తామన్నారు.అందులో బాగంగా బనగానపల్లె నియోజక వర్గంలో గత 12 సంవత్సరల నుండి బాలు యాదవ్ పార్టిని నమ్ముకుని డబ్బులు ఖర్చు పెట్టుకుని ఇక్కడ పార్టి జెండాను కట్టారని చెప్పారు.అందుకు ఈ నియోజక వర్గంలో బాలుయాదవ్‌కు దాదాపు టికెట్టు ఖరారు అయిందన్నారు. కొందరు అసత్య ప్రచారాలు చేస్తున్నారువాటిని ఎవరు నమ్మ వద్దని చెప్పారు. ఇంచార్జిలమని చెబుతున్నారు కాంగ్రెస్ పార్టిలో ఇంచార్జి అనే పదమే లేదన్నారు. ఇక్కడ కోఆర్డినేటరు అనే పదాన్ని ఉపయోగిస్తామన్నారు. మా పార్టి కోఅర్డినేటరు బాలుయాదవ్అన్నారు. రాబోవు 2024 ఎన్నికలో పార్టి అభ్యర్థికూడ బాలునే అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టి సముద్రములాంటిది అందులోకి ఎవరైన రావచ్చు అందులో స్టీమరులోకి ఎంతో ఎక్కుతుంటారు దిగుతుంటారు వారందరికి మేము న్యాయం చెయ్యలేకు కదా పార్టి కష్ట కాలంలోఉన్న వారికే న్యాయం చేస్తామన్నారు. ప్రస్తుతము రాష్ట్రంలో షర్మిలా రాకతో పార్టిలో చేరడానికి చాల మంది క్యూ కట్టుతున్నారని చెప్పారు.అలాగని అందరికి టికెట్టు ఇవ్వలేమన్నారు. డబ్బులు ముఖ్యంకాదు గతంలో పార్టికి సేవ చేశాడా,ఎంత కాలం నుండి పార్టిలో కొనసాగుతున్నాడు,తర్వాత బయటకు వెల్లాడా పార్టినే అంటి పెట్టుకునిఉన్నాడా అనే విషయాలను దృష్టిలో పెట్టుకుని తికెట్ల కేటాయింపులు ఉంటాయని చెప్పారు. అలాగే వైసిపి మంత్రి పెద్దిరెడ్డి మీరు మాజీ మంత్రి రఘువీరారెడ్డివిమర్శించడము చాలా సిగ్గు చేటన్నారు.మీరు ఏ పార్టిలో ఉండి గొప్ప వారైనారు. అంది గుర్తు పెట్టుకోవాలని హితవు పలికారు. అలాగే వైసిపి ఉన్న నాయకులు మంత్రులు షర్మిలామ్మను విమర్శిస్తున్నారు.మీరు ఏ పార్టి నుండి ఎక్కడికి పోయారో ముందు తెలుసుకుని మాట్లాడాలని సూచి ంచారు. అలాగే ఈనెల 26న అనంతపురములో పార్టి అద్యక్షులు మల్లికార్జున గర్కే సారధ్యలో ఎన్నికల శంఖరావ సభ ఏరా ్పటు చేస్తున్నామని చెప్పారు.ఇందులో 2లక్షల మంది పాల్గొంటారని చెప్పారు. అలాగే త్వరలో ఎపిలో రాహుల్ గాంధీ, ప్రియా ంక గాందీలతో సభ ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. మేము అన్ని నియోజకవర్గాల్లో పోటీ చేస్తున్నామని మా దెబ్బ అదికముగా వైసిపి ఓట్లపైనే పడుతుందని చెప్పారు. మేముఎ ఎన్నికలకు మ్యానిఫేస్టోతో వస్తున్నామని ముఖ్యంగా రుణమాఫీ, ఎపికి ప్రత్యేక హోదానే మా పార్టి అజెండాఅన్నారు. అనంతరరము బనగానపల్లె నియోజకవర్గ సమన్వయకర్త బాలుయాదవ్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో బనగానపల్లె కాంగ్రెస్ అభ్యర్థిని నేనే నియోజక వర్గంలో జెండా ఎగురవేస్తామని చెప్పారు.

## సిద్ధం సభకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి-బొమ్మనరవిరెడ్డి

**వెల్దుర్తి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** అనంతపురం జిల్లా రాపా ్తడు వద్ద ఈనెల 18న నిర్వహించే సిద్ధం సభను విజయవంతం చేయాలని మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి మండలంలోని వైకాపా నాయకులు,కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వైకాపా కార్యాలయంలో శనివారం రవిరెడ్డి మాట్లాడుతూ భీమిలి, దెందలూరు సభలు భారీగా విజయవంతం అయ్యాయన్నారు.రాయలసీమలో జరిగే సిద్ధం సభకు పారీ ్టశ్రేణులు,ప్రజాప్రతినిధులు వేలాదిగా తరలివెళ్లి విజయవంతం చేద్దామన్నారు.సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారధ్యంలో పార్టీ కోసం అందరం కష్టపడి మళ్లి జగనన్నను ముఖ్యమంత్రిగా,పత్తికొండ ఎమ్మెల్యేగా కంగాటిశ్రీదేవిని భారీ మెజారిటీతో గెలిపించుకుందామన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సర్పంచ్ శైలజ,వైకాపా నాయకులు వెంకటనాయుడు,జి.యస్.ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 16న జరిగే మాలల మహాగర్జన సభను జయప్రదం చేయాలి

:- మాలమహానాడు జిల్లా అధ్యక్షులు మహానంది పిలుపు



**ఆస్పరి,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** మార్చి 16న ఆస్పరిలో జరిగే మాలల మహాగర్జన సభను జయప్రదం చేయాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గుడిసె మహానంది పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరి సమీపంలో ఉన్న రామతీర్థంలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలకు రాజకీయ రంగాల్లో ప్రాధాన్యత కల్పించాలని రాజకీయ పార్టీలకు ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. ఆలూరు నియోజకవర్గంలో సుమారు 20వేల ఓటర్లు ఉన్నారన్నారు. రాజకీయ పార్టీలు మాలలకు సరైన రాజకీయ గుర్తింపు ఇవ్వకుండ నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆరోపించారు. రాబోయే ఎన్నికల్లో మాలల సత్తా ఏంటో చూపుతామని తెలియజేశారు. ఆలూరు తాలుకాలో దళితులకు సరైన గుర్తింపు లేదని వివిధ రాజకీయ పార్టీలు దళితులను ఓటు బ్యాంకుగా చూస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తనయుడు వీరేష్,కమ్మరచేడు ప్రతాప్,లింగంపల్లి మల్లికార్జున,రమేష్,లక్ష్మన్న,మల్లికార్జున,శివ,రంజిత్,బంగారప్ప తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో పెద్దఎత్తున సోలార్ పరిశ్రమలు - జేసీ



**కొలిమిగుండ్ల,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** నంద్యాల జిల్లాలో సోలార్ పరిశ్రమలు పెద్దఎత్తున ఏర్పాటు అవుతున్నట్లు నంద్యాల జిల్లా జాయింట్ కలెక్టర్ పి.రాహుల్ కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.శనివారం కొలిమిగుండ్ల మండలం నందిపాడు గ్రామ పరిధిలో నూతనంగా సోలార్ పరిశ్రమ కోసం కేటాయించిన భూములను జేసీ రాహుల్ కుమార్‌రెడ్డి పరిశీలించారు.సోలార్ పరిశ్రమ ఏర్పాటు కోసం నందిపాడు,తిమ్మనాయునిపేట గ్రామాల పరిధిలో సుమారు 1600 ఎకరాలకు పైగా సోలార్ పరిశ్రమ కోసం భూములు కేటాయించారు.వీటికి సంబంధించి భూముల మ్యాప్‌ను పరిశీలించిన జేసీ కొలిమిగుండ్ల తహసీల్దార్ సునీతబాయిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం నందిపాడు పరిధిలో నిర్మాణం చేపడుతున్న పవర్‌గ్రిడ్‌కు సంబంధించిన పనులను జేసీ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ సరిత,వీఆర్వోలు,రెవెన్యూ సిబ్బంది,సోలార్ పరిశ్రమ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉద్యోగ,ఉపాధ్యాయుల,పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలి - జేఏసీ

**బనగానపల్లె,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల వివిధ ఆర్థిక,ఆర్థికేతర సమస్యల సాధనకై ఏపీజేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తాలుకాస్థాయి ధర్నా కార్యక్రమం బనగానపల్లె పట్టణంలోని స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఏపీఎన్‌జీవో బనగానపల్లె తాలుకా అధ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏపీఎన్‌జీవో తాలుకా అధ ్యక్షులు నల్లగట్ల వెంకటేశ్వర్లు,ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు,నంద్యాల జిల్లా ఫ్యాప్టో చైర్మన్ బి.మాధవస్వామిలు మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న సమస్యల సాధన కొరకు శనివారం ఉద్యోగ,ఉపాధ్యాయ కార్మికులు తాలుకా స్థాయి ధర్నా కార్యక్రమం అనివార్యమైందని తెలిపారు.ఇప్పటికైనా ప్రభుత్వం ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్ల సమస్యల సాధనకు చొరవ చూపాలని వారు కోరారు.జీపీఎస్,సీపీఎస్ విధానం వెంటనే రద్దు చేయాలని,పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేశారు.అలాగే ఉపాధ్యాయుల అప్రెంటీష్ విధానాన్ని పునరుద్దరించడం సరికాదని వెంటనే విరమించుకోవాలని,గత ఐదు సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న డీఏ బకాయిలు వెంటనే చెల్లించాలని,ఏపీజీఎల్ఐ మెడికల్ రీఎంబర్స్‌మెంట్ బిల్లులు,సంపాదిత సెలవులు,జీపీఎఫ్ లోన్లు వెంటనే మంజూరు చేయాలని,కాంట్రాక్ట్,ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని,12వ పీఆర్సీని వెంటనే ప్రకటించి 30శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని,వివిధ కార్యాలయాల్లో,పాఠశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను రెగ్యులర్ ప్రతిపాదికన భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే పెన్షనర్ల అసోసియేషన్ తాలుకా అధ్యక్షులు పక్కీరరెడ్డి,ఏపీఎస్ఆర్టీసీ మజ్దూర్ యూనియన్ అధ ్యక్షులు శ్రీనివాసులు,ఏపీఎన్‌జీవో కార్యదర్శి షేక్ అల్తాఫ్ ఉసేన్,ఏపీఎన్‌జీవో అసోసియేషన్ సెక్రటరీ దాదాబాషా,యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కె.సత్యప్రకాష్‌రెడ్డి,ఏపీటీఎఫ్ జిల్లా సహ అధ్యక్షులు మధుసూదన్‌రావులు మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయ,పెన్షనర్లకు 1వ తేదిన జీతాలు చెల్లించాలని,రిటైర్డ్ అయిన వారికి వచ్చే అలవెన్సులన్ని రిటైర్ట్ అయిన రోజునే చెల్లించాలని,క్వాంటమ్ పెన్షన్ చెల్లించాలని,ఈహెచ్ఎస్ కింద అన్ని నెట్‌వర్క్ ఆసుపత్రుల్లో ఉచిత వైద్యం అందించాలని,వివిధ డిమాండ్లను నెరవేర్చాలని వారు తెలిపారు.అంతేకాక సచివాలయంలో పనిచేసే ఉద్యోగులకు సర్వీసు రూల్స్ పునరుద్దరించాలని,ఆర్టీసీ ఎంప్లాయ్స్‌కు సర్వీసులు ఏరా ్పటు చేయాలని వారు డిమాండ్ చేశారు.అనేక కళాశాల్లో అన్ని సబ్జెక్టులకు అధ్యాపకులను నియమించాలని వారు కోరారు.అనంతరం ఇన్‌చార్జ్ తహసీల్దార్ కిషోర్ కుమార్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో బాలస్వామి,భద్రావతి,సుబ్రహ్మణ్యం,అనిల్ కుమార్,వెంకటకృష్ణుడు,ప్రతాప్,దస్తగిరి,ఈరన్న,బాలాజీ నాయక్,మోహన్‌రెడ్డి,గురునాథం,బ్రహ్మయ్య,సుందరం మరియు తాలుకా కేంద్రంలోని అన్ని రకాల



## ప్రత్యేకహోదా తీసుకురాని పార్టిలను ప్రశ్నిస్తాం : జైబారత్‌పార్టి ఆధ్యక్షులు

**(మొదటి పేజీ తరువాయి)** అందరిని అకట్టుకునే మ్యానిఫేస్టోను తయారు చేయడం జరిగిందని చెపా ్పరు.అప్పులు లేని ఆంధ్రప్రదేశ్‌ను సృష్టించాలని,అవినీతి లేని ఆంధ్రప్రదేశ్,తదితర అంశాలపై దృష్టి సారించడం జరిగిందని తెలిపారు.జై బారత్ నేషనల్ పార్టి కోరుకునేది డ్రగ్స్‌లేని ఆంధ్రప్రదేశ్,రౌడియిజం లేని ఆంధ్రప్రదేశ్‌ను కోరుకోవడం జరుగుతుందని స్పష్టం చేసారు.రాష్ట్రానికి ప్రత్యేక హోదా రాకపోవడంతో రాష్ట్రం ఎంతో అదోగతి పాలైందని ప్రత్యేక హోదా వచ్చిఉంటే ఎన్నో పరిశ్రమలు వచ్చేవి,యువతరంకు ఉద్యోగ,ఉపాది అవకాశాలు మొండుగా ఉండేవని రాష్ట్రం అబివృద్ది చేందేదని తెలిపారు.ఉధ్యమసూర్తితో అందరం కలిసి డిల్లిలో పనిచేస్తే సాదించగలుగుతామని వ్యాఖ్యనించారు.మా బరోసా మీపైనే మీడియా మిత్రుల సహకారంతో మేము అంతా నిజాయితీగా పనిచేయడమే మాలక్ష్యం మాతో పాటు మీరు చేయికలిపితే బ్రహ్మాండంగా ముందుకు పోవచ్చునని మానమ్మకం,మా విశ్వాసం అని అన్నారు.

## అధికారుల అలసత్వం వల్లే దోమల బెడద

**(మొదటి పేజీ తరువాయి)** ప్రజలను పట్టిపీడించే సమస్యలపై దృష్టిసారించాలని కోరారు. సమావేశంలో అదనపు కమిషనరు పివి రామలింగేశ్వర్, ప్రజారోగ్య అధికారి డా.విశ్వేశ్వర్‌రెడ్డి ఎఫ్ఎసి కార్యదర్శి నాగరాజు, రెవిన్యూ అధికారి జునీద్, మేనేజరు చిన్నరాముడు, వివిధ శాఖల అధికారులు, కార్పొరేటర్లు కో-అప్సన్ మెంబర్లు పాల్గొన్నారు.

## ఒకటే బిల్డింగ్‌లో రెండు హాస్టళ్ల నిర్వహణ



**పత్తికొండ,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణంలో ఒకటే బిల్డింగ్‌లో రెండు బాలికల వసతి గృహాలను నిర్వహిస్తున్నారని విద్యార్థి సంఘాల నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అల్తాఫ్,రాయలసీమ యూనివర్శిటీ మాజీ కార్యదర్శి మోహన్,పవన్,షేక్షావలి,వినోద్,హేమంత్,కృష్ణలు ఆరోపించారు.శనివారం వారు మాట్లాడుతూ డిగ్రీ కళాశాల,జూనియర్ కళాశాలలకు చెందిన బీసీ విద్యార్థినిలు ఉండేందుకు ప్రభుత్వం వేరు వేరుగా వసతి గృహాలను ఏర్పాటు చేయాల్సి ఉందని వారు తెలిపారు.అయితే పట్టణంలోని జూనియర్ కళాశాల,డిగ్రీ కళాశాలలకు చెందిన విద్యార్థినిలకు కలిపి ఒకటే బిల్డింగ్‌లో రెండు వసతి గృహాలను ఏర్పాటు చేయడం తగదని వారు అన్నారు.రెండు వసతి గృహాల్లో సరిపడేంత విద్యార్థినిలు ఒకటే బిల్డింగ్‌ల్లో ఉంచడంతో వారు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు.అలాగే వారికి చాలినంత నీరు అందడంలేదని,దుస్తులు ఉతుక్కునేందుకు ఇతర వాటికి నీరు సరిపోవడంలేదని వారన్నారు.ప్రభుత్వం,అధికారులు హడావుడిగా పాతబస్టాండ్ ఆవరణంలో ఎస్టీ హాస్టల్ భవనాన్ని ఏర్పాటు చేసి తూతూ మంత్రంగా ప్రారంభించి బీసీ బాలికల హాస్టల్‌ను అధికారులు ఒకటే భవనంలో రెండు హాస్టళ్లను నడిపించడం ఏ నిబంధనల ప్రకారం ప్రభుత్వం ఇలా చేస్తుందని అర్థంకావడంలేదన్నారు.ఈ నియోజకవర్గంలో బీసీ విద్యార్థులు ఎక్కువ ఉండడం వల్ల బీసీ బాలికలు హాస్టల్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.ఏఐఎస్ఎఫ్ పోరాట ఫలితంగానే బీసీ బాలికల హాస్టల్ ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వం,అధికారులు నిర్లక్ష్యం వల్ల విద్యార్థినిలు ఇబ్బందులకు గురవుతున్నరన్నారు.పత్తికొండ నియోజకవర్గంలో ప్రభుత్వ విద్యాసంస్థలకు సంబంధించి వెనుకబడి ఉందని జగన్‌మోహన్‌రెడ్డి గత నాలుగు నెలల కింద బహిరంగసభలో రైతుభరోసా బటన్‌నొక్కడానికి వచ్చినప్పుడు ప్రభుత్వ బాలికల వసతి గృహం,పాలిటెక్నిక్ కళాశాలను మంజూరు చేస్తామని చెప్పడం జరిగిందన్నారు.కాని ఇంతవరకు ఈ పనులు కూడా జరగలేదని వారు ఆరోపించారు.అనంతరం విద్యార్థి సంఘం నాయకులు ఈ సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే శ్రీదేవికి వినతిప్రతం అందజేశారు.

## వైభవంగా సయ్యద్ అల్లబకాష్ మియా ఉరుసు

- హోరాహోరీగా బండలాగుడు,కబడ్డీ పోటీలు



**బేతంచెర్ల,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం గ్రామంలో కొలువైన సయ్యద్ అల్లబకాష్ మియా ఉరుసు శనివారం వైభవంగా జరిగింది.ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక ప్రార్థనలు చేశారు.వివిధ రూపాల్లో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు.ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించిన పాలపండ్ల వృషభరాజములకు బండలాగుడు పోటీలను నిర్వహించడం జరిగింది.ముందుగా ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,బేతంచెర్ల నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి,సర్పంచ్ రాజు,రామమహేశ్వరరెడ్డిలు బండలాగుడు పందెలను ప్రారంభించారు.ఈ పోటీల్లో ఎనిమిది జతల వృషభరాజములు పాల్గొన్నాయి.అలాగే రెండు రాష్ట్రాల కబడ్డీ క్రీడాకారుల కోసం నిర్వహిస్తున్న పోటీల్లో 22 జట్లు విజయం కోసం తలపడుతున్నాయి.

## రూ.7లక్షల సొంత నిధులతో మద్దిలేటిస్వామి మెట్ల పైకప్ప నిర్మాణం చేసిన మాజీ ఎమ్మెల్యే బీసీ



**బేతంచెర్ల,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** ప్రముఖ వైష్ణవ పుణ్యక్షేత్రమైన శ్రీ మద్దిలేటిలక్ష్మినరసింహస్వామి క్షేత్రంలో మెట్ల మార్గం పై రూ.7లక్షల సొంత నిధులతో బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి పై కప్పును నిర్మించడం జరిగింది.గతంలో రూ.8లక్షలతో భక్తుల సౌకర్యార్థం మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఈ మెట్ల మార్గాన్ని ఏర్పాటు చేయడంతోపాటు వేసవిలో స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చే భక్తుల కోసం బీసీ రాజారెడ్డి ఉచిత కూలింగ్ మినరల్ వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం జరిగింది.ప్రస్తుతం వేసవి కాలం వస్తుండడంతో మెట్ల మార్గాన వెళ్లే భక్తులకు అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశ్యంతో పైకప్పును ఏర్పాటు చేశారని ఆలయ నిర్వాహకులు తెలిపారు.

## అభివృద్ధికి చిరునామా వైసిపి ప్రభుత్వం

**(మొదటి పేజీ తరువాయి)** రాబోయే ఎన్నికల్లో ఎవరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా వైసిపి పార్టీకి పట్టం కట్టేందుకు రాష్ట్ర ప్రజలు సిద్దంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు,జడ్పిటిసి పులికొండ నాయక్,వైస్ ఎంపిపి మల్లికార్జునరెడ్డి,తుగ్గలి శేఖర్‌రెడ్డి,రాతన మోహన్‌రెడ్డి, ఉమామహేశ్వర్‌రెడ్డి,రాంపల్లి నాగభూషణంరెడ్డి, రాంకొండ సుధాకర్‌రెడ్డి,వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ టిఎండి హుస్సేన్,కోఆప్షన్‌మెంబర్ చాంద్‌భాషా,సచివాలయ కన్వీనర్ హనుమంతరెడ్డి,ఫీల్డ్ అసిస్టెంట్ రమేష్,రంగనాథ్‌రెడ్డి,నాగిరెడ్డి,కాంట్రాక్టర్ దశరథరామిరెడ్డి, కడుమకుంట్ల సర్పంచ్ గౌరవ సలహాదారుడు సుల్తాన్,ముడియాల ఈశ్వర్‌రెడ్డి,ఎంపిటిసి సుంకన్న, లాలుతో పాటు మరింతమంది వైసిపి నాయకులు,కార్యకర్తలు,ఆయా శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## బడులకు బస్సులు నడపాలని ధర్నా



**మద్దికెర,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో స్థానిక బస్టాండ్ నందు శనివారం గుంతకల్లుకు వెళ్లే విద్యార్థులు బడులకు బస్సులు నడపాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎస్ఎఫ్ఐ నాయకుడు చొక్కా సునీల్ కుమార్,విద్యార్థి భాషాలు మాట్లాడుతూ అనంతపురం జిల్లా గుంతకల్లుకు వందలకొద్ది విద్యార్థిని,విద్యార్థులు మద్దికెర నుండి వెళ్లి విద్యనభ్యసిస్తున్నారన్నారు. అయితే గత నెల రోజుల నుండి సమయానికి బస్సులు రాక కాలేజీలకు హాజరు కాలేకపోయామని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పరీక్షల సమయం అయినప్పటికీ బస్సులు సక్రమంగా నడవడం లేదని వాపోయారు. గతంలో అనేకమార్లు పత్తికొండ,గుంతకల్లు డిపో మేనేజర్లకు తెలియజేసినప్పటికీ మా సమస్యను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. బస్సులు సమయానికి రాకపోవడంతో పాఠాలను వినలేకపోయామని ప్రస్తుతం పరీక్షల సమయం అయినప్పటికీ బస్సులు సమయానికి రాకపోవడంతో డబ్బులు వెచ్చించి ఆటోలలో ప్రయాణించాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు.

## ఉద్యోగ ఉపాధ్యాయుల ధర్నా




**నందికొట్కూరు,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఉద్యోగులు,ఉపాధ్యాయులు, పెన్సనర్లు జేఏసి ఆధ్వర్యంలో స్తానిక ఎన్జీఓ భవనం నుండి పటేల్ సెంటర్ మీదుగా ర్యాలీ చేసి అనంతరం రెవెన్యూ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో జేఏసి అధ్యక్షులు రాముడు, కార్యదర్శి సత్యనారాయణ, పెన్సనర్ల సంఘం అధ్యక్షులు నారయణ మాట్లాడుతు రాష్ట్రంలో 13 లక్షల మంది ఉద్యోగ,ఉపాధ్యయ,కార్మీక మరియు పెన్సనర్ల అపరిష్కృత డిమాండ్లను వెంటనే పరిష్కారించాలని డిమాండ్ చేశారు. పాత పెన్సన్ విధానం అమలు చేయాలని అలాగే , పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని, పదవి విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే చెల్లించాలి అని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఆంజినేయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి ఎమ్మెల్యే రూ.50వేలు ఆర్థిక సహాయం



**వెలుగోడు,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుంతకందాల గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకృష్ణుడి గుడి నిర్మాణానికి శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి తన ఒంత నిధుల నుండి శనివారం రూ.50 వేలు నగదు ఆర్థిక సహాయం ఆలయ కమిటీ నిర్వాహకులకు అందజేశారు. ఈ సంధర్భంగా గ్రామస్తులు మాట్లాడుతు ఎమ్మెల్యే చేసిన ఆర్థిక సహాయం మరువలేనిదని వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శిల్పా కార్తీక్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, స్తానికులు పాల్గొన్నారు.

## మహాదేవపురంలో హెచ్‌ఐవి,ఎయిడ్స్‌పై అవగాహన

**నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** శిరివెళ్ల మండలం మహాదేవపురంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అదేశాల మేరకు జిల్లా ఎయిడ్స్ నివారణ మరియు నియంత్రణ సంస్థ నంద్యాల జిల్లా వారు కళాజాత బృందాలతో వీధి నాటకముల ద్వారా హెచ్‌ఐవి/ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమ నాటకం ద్వారా హెచ్‌ఐవి/ఎయిడ్స్ వ్యాధి ఎలా వస్తుంది, రాకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధిగ్రస్థుల పట్ల వివక్షత, చిన్నచూపు లేకుండా ఎలాగ సమాజంలో జీవించాలి అనేవిధంగా క్షయ, సుఖ వ్యాధులు, కండోమ్ యొక్క ఉపయోగాలు గూరి ్చ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పెద్ది రమణయ్య, చైల్డ్ ఫండ్ ఇండియా జోనల్ సూపర్‌వైజర్ మీరామ్‌రెడ్డి, లింక్ వర్కర్ ఓ సంపత్‌కుమార్, నారాయణ కళాజాత బృందం, లింక్ వర్కర్స్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## దీక్షకు మద్దతుగా అనంతపూర్ జిల్లావాసులు



**మద్దికెర,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** మద్దికెర మండల కేంద్రంలో ఎస్‌సిలకు ఇంటిపట్టాలు కేటాయించాలని గత 9రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నటువంటి ఎస్‌సి కాలనీవాసులకు అనంతపురం జిల్లాకు చెందిన ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి బాబు,ఎస్‌సి, ఎస్‌టి సామాజిక భద్రత మరియు హక్కుల సమితి రాష్ట్ర అధ్యక్షులు బాబు రావు దీక్ష చేస్తున్నటువంటి వారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో అనేకమార్లు ఎస్‌సిలపై ఈ గ్రామంలో దాడులు జరిగినాయి కాబట్టే ప్రస్తుతం 444-2/బి సర్వేనంబర్ నందు గల భూమి పట్టాలను ఎస్‌సిలకు కేటాయించాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎం ి ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పారా రాఘవేంద్ర,రవి,శివశంకర్,చంద్రశేఖర్, తిక్కరాజు,ఓబులేషు,రఘురాముడు,రంగమ్మ,బొజ్జన్న,ఉలిగప్ప తదితరులు పాల్గొన్నారు.

## సెల్‌ఫోన్ టవర్లు పనిచేయక వినియోగదారుల అవస్థలు

**బేతంచెర్ల,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** మనిషి జీవితంలో నిత్యవసరమైన సెల్‌ఫోన్లకు సిగ్నల్ అందకపోవడంతో మండలవాసులు శనివారం తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు.కాలానుగుణంగా వచ్చిన మార్పులతో వ్యాపారాలు,ఇతర లావాదేవీలు,కుటుంబ సంక్షేమాలు,వినోదాలు,విద్యపరమైన అంశాలతోపాటు పాలనపరమైన సమాచారాన్ని అనుక్షణం సెల్‌ఫోన్ల ద్వారా తెలుసుకోవడం జరుగుతుంది.అయితే శనివారం మధ్యాహ ్నం నుండి బేతంచెర్లలో సెల్‌ఫోన్ టవర్లు పనిచేయకపోవడంతో వినియోగదారులు నానా అవస్థలకు గురయ్యారు.ఇప్పటికైనా సంబంధిత సెల్‌ఫోన్ టవర్ల యాజమాన్యాలు స్పందించి వినియోగదారులకు సేవలు అందుబాటులోకి తేవాలని పలువురు కోరుతున్నారు.

## ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు



**చాగలమర్రి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** మండలంలోని మూడురాళ్లపల్లె గ్రామంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా శనివారం వేదపండితులు కైప నరసింహశాస్త్రి ఆధ్వర్యంలో హోమాలు,కలశపూజలు,వివిధ రకాల పూజలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వెంకటేశ్వరస్వామి,సాయిబాబా, వీరభద్రస్వామి,ఆంజనేయస్వామి విగ్రహాలతో గ్రామోత్సవం నిర్వహించారు.ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి ఈ ప్రతిష్ఠ కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వేదపండితులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించి తీర్థప్రదాసాలను అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## వాలెంటీర్ల సేవలు మరువలేనివి -ఎమ్మెల్యే



**వెలుగోడు,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలన్నింటిని ప్రజల ముంగిటకు చేర్చడంలో వారు చేస్తున్న సేవలు మరువ లేనివని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి అన్నారు. శనివారం షాధిఖానాలో జరిగిన వాలెంటీర్లకు వందనం కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతు అవినీతి లేకుండా ప్రజల ముంగిటకు సేవలు అంధిస్తు వారి మన్ననలు పొందుతున్నారని వారే మా రథసారధులని, నేడు ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలలో వాస్తవం లేదన్నారు. అనంతరం శిల్పా కార్తీక్‌రెడ్డి మాట్లాడుతు ప్రతి పక్షానికి రాబోయే రోజుల్లో బుద్ధి చెప్పే సమయం అసన్నమైందని, అందరు సిద్దంగా ఉండాలని తెలిపారు. వాలెంటర్లు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. నియోజకవర్గంలో మా కుటుంబసభ్యులైన వాలెంటీర్లు, కార్యకర్తలు, నాయకులకు అందరికి నేను ముందుండి నడిపిస్తానని భరోసా ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి చేతుల మీదుగా సేవారత్న, సేవా మిత్ర, సేవావజ్ర,పురష్కారాలకు ఎంపిక అయిన వాలెంటీర్లను సన్మానించి మెడల్ ప్రశంసా పత్రాలను అందజేశారు, ఈ కార్యక్రమంలో అధికారులు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## భూమా కుటుంబం పై నమ్మకంతో వచ్చిన వారికి అండగా ఉంటాం



**చాగలమర్రి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** భూమా కుంటుబాన్ని నమ్ముకుని పార్టీలోకి వచ్చిన వారికి అండగా ఉంటామని ఎవరిని వదులుకోమని మాజీ మంత్రి భూమా అఖిలప్రియ తెలిపారు.శనివారం ముత్యాలపాడు బస్టాండ్ కాలనీలో మాజీ మంత్రి భూమా అఖిలప్రియ సమక్షంలో చాగలమర్రి పట్టణం 2వ వార్డు మెంబర్ బషీరున్,కరీముల్లా,ఖాదర్,వన్నూరుబాషా,సాలమ్మ,పెద్దబాషా,చిన్నబాషా,శ్రీదేవి,సుంకమ్మలతోపాటు 40 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరారు.వీరిని మాజీ మంత్రి భూమా అఖిల ప్రియ,భార్గవ్‌రామ్‌లు పార్టీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాలుగా ఏ అభివృద్ధి చేయని వీరు ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఆఘమేఘాల పై చిన్న చిన్న కాలువలు వేసుకుంటూ ప్రారంభోత్సవాలు జరుపుకుంటున్నరన్నారు.రాబోవు ఎన్నికల్లో వైకాపాకు తగిన బుద్ధి చెప్తారన్నారు.తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆమె ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఎంఎస్ అన్సర్ బాషా,నరసింహారెడ్డి, కొలిమి ఉసేన్ వలి,కొలిమి షరీఫ్,జెట్టి నాగరాజు,మౌలాలి,అనిఫ్,సల్ల నాగరాజు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో వైకాపా చిత్తుగా ఓడిపోతుంది

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి**




**నంద్యాల హాస్పటల్, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు వైకాపా పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిలో ఉన్నారు. రైతులు రగిలిపోతున్నారు. మహిళలు మండిపోతున్నారు. ఉద్యోగులు ఉడికిపోతున్నారు. నిరుద్యోగులు నిరాశపడుతున్నారు. సర్పంచ్‌లు సలసల కాగిపోతున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ నర్రెడ్డి తులసిరెడ్డి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని అయిపోయిందని, వైకాపా మునిగిపోయే పడవ అని కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం ప్రారంభమయిందని వైకాపా నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి తిరిగి రావాలని తులసిరెడ్డి పిలుపునిచ్చారు. రాహుల్‌గాంధీని ప్రధాని చేయడమే స్వర్గీయ రాజశేఖర్‌రెడ్డి ఆశయం. ఈఆశయసాధన కోసం కలిసికట్టుగా కృషిచేద్దామని అందుకోసం కాంగ్రెస్ పార్టీలోకి స్వగృహ ప్రవేశం చేయాలని వైకాపా శ్రేణులకు తులసిరెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో కాం గ్రెస్‌పార్టీ నంద్యాల జిల్లా కో-ఆర్డినేషన్ సభ్యులు పిసిసి మెంబరు జిల్లా ప్రధాన కార్యదర్శి బాలుయాదవ్, ఆవుకు మండల అధ్యక్షులు సత్యం యాదవ్, కోవెలకుంట్ల మండల అధ్యక్షులు పాపన్నయాదవ్, బనగానపల్లె మండల అధ్యక్షులు, నాయి బ్రహ్మణ సంఘ అధ్యక్షులు మధు, బలిజ సంఘం అధ్యక్షులు శ్రీను, కోవెలకుంట్ల రజక సంఘం అధ్యక్షులు బాలయ్య, కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు నాగేష్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు

## 19 నుండి కౌలుట్ల చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**:- భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తాం**

**:- కార్య నిర్వాహణ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి**






**దేవనకొండ,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త :** మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వుఫారెస్టులో వెలసిన కౌలుట్ల చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈ నెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు జరుగుతున్నట్లు దేవాదాయశాఖ ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి శనివారం ప్రభాతవార్తకు తెలిపారు. కప్పట్రాళ్ల రిజర్వుఫారెస్టులో ఎత్తైనకొండలు,అహ్లాదకరమైన పచ్చని వాతావరణంలో కౌండిన్య ఆశ్రమంలో వెలసిన కౌలుట్ల చెన్నకేశవ స్వామి ఉత్సవాలు ప్రతిఏటా మాఘమాసంలో(ఫిబ్రవరి)నిర్వహిస్తారు. ఈ బ్రహ్మోత్సవాలకు జిల్లా నలుమూ లల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తాదులు అధిక సంఖ్యలో తరలివస్తారు.

**19వ తేదీ నుండి 25 వరకు చెన్నకేశవస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు :-** 19వ తేదీన సోమవారం పర్వతరోహణము,20న మంగళవారం ద్వజరోహణము అనంతరం సూర్యప్రభవాహనము,సాయంత్రం అంకురారప్పన,మంటపారాధన,కలశస్థాపన దేవతాహ్వానము, 21న బుధవారం స్వామి వారి కళ్యాణోత్సవం,కళ్యాణోత్సవం జరిపించువారు హనుమంతరెడ్డి ఆలయ ధర్మకర్త మండలి అధ్యక్షులు,వీరి ధర్మపత్ని చంద్రకళ,అనంతరం గరుడవాహన ఉత్సవం,స్వామి వారి ప్రత్యేక అలంకరణ,శేషవాహనం,22న గురువారం మహాలక్ష్మి హోమం,శేషవాహనం,సాయంత్రం అమ్మవారికి కుంకుమార్చన,వేదస్వస్తి,23న శుక్రవారం రథకలశస్థాపన,రథాంగహోమం,సాయంత్రం మహా సుదర్శనహోమం అనంతరం హనమద్వాహనము వేదస్వస్తి,24న శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు విష్ణు సహస్రనామం,గజవాహన ఉత్సవం,సాయంత్రం స్వామి వారి రథోత్సవం,25న ఆదివారం సకలదేవతాహోమం,అశ్వ వాహనంపై పారువేట,వసంతోత్సవం, చక్రస్నానం, మహామంగళారతి,పర్వతా అవరోహణము,గ్రామోత్సవం వంటి కార్యక్రమాలు స్వామివారికి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ బ్రహ్మోత్సవాలలో భక్తులు,ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని దేవాదాయశాఖ ఈఓ తెలిపారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందాలన్నారు.


## ఎన్నికల వేళ గ్రామాల్లో టీడీపీ ఖాళీ

**-ఉప్పలపాడు గ్రామ టిడిపి సర్పంచ్ వైసీపీలో చేరిక**



**కర్నూలు విద్య, ఫిబ్రవరి 17, ప్రభాతవార్త:** పాణ్యం నియోజకవర్గ పరిధిలోని ఓర్వకల్లు మండలం ఉప్పలపాడు గ్రామ టిడిపి సర్పంచ్ అవుల అయ్యస్వామి పాణ్యం ఎమ్మెల్యే, వైకాపా నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్‌రెడ్డి సమక్షంలో శనివారం వైకాపాలో చేరారు. ఈసందర భంగా ఎమ్మెల్యే కాటసాని వైసీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో నగర మేయర్ బి వై రామయ్య, పాణ్యం యువ నాయకులు కాటసాని శివ, నరసింహారెడ్డి, ఉప్పలపాడు గ్రామ వైసీపీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల అధినేత వెంకటేశ్వరరావుకు ఘన నివాళ్లులు



**ఆత్మకూరు ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** విద్యా సంస్థల అధినేత వెంకటేశ్వరరావు మృతి కళాశాల పూర్వ విద్యార్థి శకునాల శివరామకృష్ణతో విషయం తెలుసుకున్న జైభారత్ పార్టీ అధ్యక్షుడు సిబిఐ మాజీ డైరెక్టర్ జెడి వివి.లక్ష్మీనారాయణ శనివారం పట్టణంలోని వెంకటేశ్వర డిగ్రీ కళాశాల ఆవరణంలో ముందుగా సరస్వతి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లులు అర్పించారు. స్వామి వివేకానంద విగ్రహానికి నివాళ్లులు అర్పించారు. పట్టణంలోని వెంకటేశ్వరరావు నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు అర్పించారు. అనంతరం బార్య వసుందర లత, కుమారుడు ఆకాడమి డైరెక్టర్ సాయిప్రనిత్‌తో మృతికి గల కారాణాలు అడిగి తెలుసుకున్నారు. ఆనారోగ్యంతో కోలుకోలేక మృతి చెందిన విషయాని దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంకటేశ్వరరావుతో శివరామకృష్ణ ద్వారా ఏర్పడిన సనిహిత్యంను గుర్తు చేసుకున్నారు. ఆత్మకూరు పరిసరా ప్రాంతాలలో ఉన్నత ప్రమాణాలతో విద్యాభివృద్దికి కృషి చేసిన వెంకటేశ్వరరావు మృతి తీరని లోటని పేర్కొన్నారు. ఆయన ఆశయ సాధనలోనే ఆకడామిక్ డైరెక్టర్ సాయి ప్రణిత్ మరింత సంకల్పంతో సంస్థ అభివృద్దికి విద్యా ప్రమాణాలు పెంపోందించేందుకు కృషి చేసి తండ్రి ఆశయాలను నేరవేర్చే విదంగా ఉన్నత లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. విద్యార్థుల భవిష్యత్ తీర్చిదిదే విదంగా విద్యా సంస్థలు స్థాపించి సమాజానికి మరుపురాని ఆదినేతగా పేరు ప్రఖ్యాతాలు సంపాదించుకోవడం జరిగిందని పేర్కొన్నారు.

## రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడమే లక్ష్యం - మాజీ సిబిఐ జేడి లక్ష్మినారాయణ

**: రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడమే లక్ష్యం - మాజీ సిబిఐ జేడి లక్ష్మినారాయణ**

**: త్వరలో జరగబోయో ఎన్నికల్లో జై భారత్ పార్టీ నుంచి పోటీకి సిద్ధం**

**: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే ఆశయం**


**: గత ప్రభుత్వాలలో అవినీతి, డ్రగ్స్, రౌడియిజం, రాజకీయాలకు చమరగీతం**

**: విశాఖపట్నం నుంచి ఎంఎల్‌ఏ అభ్యర్థిగా బరిలో నిలుస్తా**




**ఆత్మకూరు ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా సాధించడమే జైభారత్ పార్టీ లక్ష్యసాధన అని రాష్ట్ర అధ్యక్షులు సిబిఐ మాజీ డైరెక్టర్ జేడి వివి. లక్ష్మినారాయణ పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని థెరిసా జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జేడి లక్ష్మినారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో జరగబోయో ఎన్నికల్లో జైభారత్ పార్టీ నుంచి విశాఖపట్నంలో ఎంఎల్‌ఏ అభ్యర్థి బరిలో నిలచడం ఖాయమని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాని అవినీతి రహితంగా తీర్చిదిద్దడమే తమ ఆశయమని వివరించారు. గత ప్రభుత్వాలలో రాష్ట్రంలో అవినీతి, డ్రగ్స్ మాఫియా, రౌడియిజంతో రాజకీయాలు కొనసాగిండం సరైంది కాదని గుర్తు చేశారు. రాష్ట్రంలో రాజకీయాలకు చమరగీతం పాడాలంటే అవినీతి అంతం చేస్తూ ఉన్నత మేదావులు తమ ఆశయం కోసం ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో జరుగుతున్న అరాచాక రాజకీయాలకు ప్రత్యేక దృష్టి సారించబోతున్నామని తెలిపారు. త్వరలోనే జరగబోయో ఎన్నికల్లో ప్రజలు పాలనపై తమ ఓటు హక్కు ద్వారా బుద్ధి చెబుతారని వినియోగించారు. 90శాతం ఓటు హక్కు నిజాయితిగా కల్పించుకున్నప్పుడే తమ నేతను ప్రజలు ఎన్నుకున్నావారవుతారని సూచించారు. ప్రజలను ఎంతగానో మోసగించి అప్పుల మాయంగా మారి పకృతి విదా వంశం లేని ఆంధ్రప్రదేశ్‌కు తమ పార్టీ నుంచి ఎన్నో సేవలు అందించేందుకు ముందుకు వెళ్తామని తెలిపారు. ఈ దేశంలో ఎందరో మహనుబావులు దేశం కోసం పోరాటం చేసి తమ ప్రాణాలు అర్పించుకుంటే రాష్ట్రాలలో ప్రజల ప్రాణాలు తీసి గత ప్రభుత్వ పాలక వర్గాలకు త్వరలోనే బుద్ధి చెబుతామని వివరించారు. రాష్ట్ర రాజకీయాలలో అంబేద్కర్ ఆశయ సాధన కోసం దేశంలో ఉన్న ప్రతి పౌరుడు తమ ఓటు హక్కును నిజాయితిగా వేస్తూ ఎలాక్ట్రికల్ విదానాని సుప్రీంకోర్టు రద్దు చేసే ప్రయత్నంలో ఉందని తెలియజేశారు. రాబోయో ఎన్నికలకు జైభారత్ పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా 175 అసెంబ్లీ స్థానాలలో పోటీ చేసేందుకు తమ అభ్యర్థులందరు సిద్దంగా ఉన్నారని మీడియా సమక్షంలో వెల్లడించారు. ఈ సమావేశంలో థెరిసా కళాశాల పూర్వ విద్యార్థి శివరామకృష్ణ, పట్టణంకు చెందిన ప్రముఖులు న్యాయవాది సుదర్శనం, శ్రీధర్‌గుప్త, శేగు కిరణ్‌కుమార్, నారాయణ విద్యాసంస్థల ఆదినేత మోహాన్‌కుమార్, దాసు, పలు పాఠశాలల యాజమాన్యం, తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ అమలు చేస్తామని తేదేపా మేనిఫెస్టోలో చేర్చాలని మాజీ ఎమ్మెల్యే బీసీకి వినతిపత్రం



**బనగానపల్లెరూరల్,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని తేదేపా భరోసానిస్తూ వారి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని స్థానిక యూటీఎఫ్ నాయకులు శనివారం బనగానపల్లె పట్టణంలోని స్థానిక తేదేపా కార్యాలయం నందు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు.యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఓట్ ఫర్ ఓపీఎస్ కార్యాచరణలో భాగంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డికి యూటీఎఫ్ మండల అధ్యక్షులు ఎన్.ప్రతాప్ ఆధ్వర్యంలో పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరిస్తామని తేదేపా హామీ ఇవ్వాలని ఆ అంశాన్ని తేదేపా మేనిఫెస్టోలో చేర్చాలని వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా యూ టీఎఫ్ నాయకులు మాట్లాడుతూ మన రాష్ట్రంలో వివిధ శాఖల్లో 11లక్షల మంది ఉద్యోగ,ఉపా ధ్యాయులు పనిచేస్తున్నరన్నారు.2004 సంవత్సరం తరువాత నియామకమైన 3లక్షల మంది ఉద్యోగ,ఉ పాధ్యాయులు సీపీఎస్ పరిధిలోకి రావడం జరిగిందన్నారు.ఈ సీపీఎస్ విధానం వల్ల ఉద్యోగులకు ఏమాత్రం లాభంలేకపోగా భద్రత కూడా కరువైందన్నారు.ఇప్పటికే మన దేశంలో రాజస్థాన్,ఛత్తీష్‌ఘడ్, జార్ఖండ్,హిమాచల్ ప్రదేశ్,పంజాబ్,సిక్కిం రాష్ట్రాల వారిగా ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించడం జరిగిందన్నారు.కావునా మన రా ష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షమైన తేదేపా కూడా ఓపీఎస్ అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చే విధంగా అధిష్ఠానానికి తెలియజేయవలసిందిగా బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్‌రెడ్డిని వారు కోరారు.ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ సత్యప్రకాష్, జిల్లా కౌన్సిలర్లు నాగరాజు,సతీష్‌కుమార్,మ నోహర్,పుల్లయ్య,పూజారి శ్రీనివాసులు,అవుకు మండల అధ్యక్షులు కె.మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.


## టీడీపీని వీడి వైసీపీలో చేరిన ముస్లిం మైనార్టీ కుటుంబాలు



**బనగానపల్లె,ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి స్వగృహం నందు కొండపేట కాలనీకి చెందిన పది మైనార్టీ ముస్లిం కుటుంబాలు టీడీపీని వీడి బనగానపల్లె నియోజకవర్గ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు.కొండపేటకు చెందిన కార్పెంటర్లు అన్వర్,సాధక్,ఇమ్రాన్,ఫ్రూట్ మర్చంట్ ఇస్మాయిల్,ఖజురులకు వైఎస్సార్‌సీపీ కండువాకప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడం జరిగిందన్నారు.అలాగే పార్టీలకు,కులాలకు,మతాలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడంతో వాటికి ఆకర్షితులై బనగానపల్లె పట్టణానికి చెందిన మైనార్టీలు టీడీపీని వీడి వైఎస్సార్‌సీపీలో చేరడం జరిగిందన్నారు.పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్,అబ్దుల్ ఫైజ్,ఎంపిటిసి అబ్దుల్ తాహీద్,సాధక్,ఆటోనగర్ సయ్యద్ తదితరులు పాల్గొనా న్నరు.

## రాజధాని ఫైల్స్ సినిమాతో జగన్ వెన్నులో వణుకు

**:-టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి**



**మంత్రాలయం,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త:** రాజధాని ఫైల్స్ సినిమాతో సిఎం జగన్ వెన్ను లో వణుకు మొదలైందని టిడిపి ఇంఛార్జ్ తిక్కారెడ్డి అన్నారు.శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సినిమాను అడ్డుకునేందుకు వైసిపి ప్రభుత్వం అనేక రకాలుగా అడ్డుపడిందన్నారు. ఈ సినిమా ద్వారా ప్రజల్లో ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందన్నారు.రాజధానికి రైతులు 34 వేల ఎకరాలు భూములు ఇస్తే రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న జగన్‌కు రాజధాని రైతుల ఉసురు తగులుతుందన్నారు.ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టడానికే మూడు రాజధానుల డ్రామా ఆడారన్నారు.టిడిపికి ప్రజల్లో వస్తున్నఆదరణను చూసి ఓర్వలేక తట్టుకోలేక పోతున్నారన్నారు.టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అమరావతి రాజధానిగా ఉంటుందని తెలిపారు.

## ఎమ్మెల్యేకు ఆత్మీయ సన్మానం



**తుగ్గలి,ఫిబ్రవరి 17,ప్రభాతవార్త** మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను ప్రారంభోత్సవానికి విచ్చేసిన పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మకు గ్రామ వైసిపి నాయకులు సోమశేఖర్‌రెడ్డి దివాకర్ పసుల హనమన్న,సుధాకర్, సుంకప్ప,మురళీతో పాటు మరింతమంది ఎమ్మెల్యే శ్రీదేవమ్మకు గజమాలతో సన్మానించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి వైసిపి లక్ష్యమని అన్నారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయాలైన మండల ఉపాధ్యాక్షుని పరామార్శ

**మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి**



**ఆత్మకూరు ఫిబ్రవరి17,ప్రభాతవార్త:** తెలుగు దేశం పార్టీ మండల ఉపాధ్యాక్షులు వెంకటశివప్రసాద్‌రావు ఇటివలే కాలంలో రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో విషయం తెలుసుకున్న మాజీ ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి శనివారం మండల పరిధిలోని బాపణంతాపురం గ్రామంలో శివప్రసాద్‌రావు నివాసంలో పరామార్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎంఎల్‌ఏ మాట్లాడుతూ కార్యాకర్తలకు అన్ని విదాలుగా అండగా ఉంటూ ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే తమ లక్ష్యమని తెలిపారు. రోడ్డు ప్రమాదంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబానికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. అదే గ్రామంలో సర్పంచ్‌గా ఉంటున్న గ్రందివేముల దరగయ్య ఆనారోగ్యంతో అవస్థకు గురైన విషయంను తెలుసుకున్న మాజీ ఎంఎల్‌ఏ సర్పంచ్ నివాసంలో ఆయనను పరామార్శించారు. రాబోయో ఎన్నికలకు నియోజకవర్గంలో కష్టపడే విదంగా ముందుకు రావాలని తెలియజేశారు. వీరి వెంటా తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి, ప్రముఖ న్యాయవాదులు శివకుమార్, గ్రామ నాయకులు వెంకటేశ్వర రావు, గ్రందివేముల మహేష్, రమేష్‌యాదవ్, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి

**-కర్నూలు జిల్లా మలేరియా అధికారి ఏ.నూకరాజు**

**-శ్రీరంగారం గ్రామంలో ఆరోగ్య శిబిరం,పారిశుద్ధ్యం పర్యవేక్షణ...**



**వెల్దుర్తి,ఫిబ్రవరి17,ప్రభాతవార్త :** దోమలు వ్యాప్తి చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కర్నూలు జిల్లా మలేరియా అధికారి ఏ.నూకరాజు అన్నారు.మండల పరిధిలోని శ్రీరంగాపురం గ్రామంలో శనివారం ఆయన గ్రామంలో నిర్వహిస్తున్న ఆరోగ్య శిబిరం,పారిశుద్ధ్యంను పర్యవేక్షించారు.ఇంటింటికి తిరుగుతూ ప్రజలతో మాట్లాడారు.ఇంట్లో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు వినియోగించుకోవాలని సూచించారు.నీరు నిల్వ ఉంటే దోమలు వ్యాప్తి చెంది జ్వరాల బారిన పడతారన్నారు.దోమల ద్వార వచ్చే వ్యాధుల గురించి వాటి నివారణ చర్యల గురించి కర్నూలు జిల్లా మలేరియా అధికారి వివరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్.కె.నవీన్‌కుమార్,సబ్‌యూనిట్ ఆఫీసర్ రామక్రిష్ణ,సూపర్‌వైజర్ నాగలక్ష్మీ,నాగన్న,ఏఎన్‌ఎం భారతి,ఆశ,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ముస్సపాల్టి సొమ్మును తన వంట మనుషులకు దోచిపెడుతున్న యంయల్ఎ



**నంద్యాల, ఫిబ్రవరి 17,ప్రభాతవార్తప్రతినిధి :** అదికారమును అడ్డముపెట్టుకుని స్థానిక శాసన సభ్యులు, శిల్పారవిచంద్రకిశోరురెడ్డి, అయన తండ్రి మాజీ మంత్రి శిల్పామోహాన్‌రెడ్డిలు మున్సుపాల్టి సొమ్మును తన ఇంట్లో పని చేసే వంట మనుషులు, ఇతరులకు అడ్డంగా దోచిపెడుతున్నారని వారితో సొంత పనులు ఇంట్లో చేయించుకుంటు జీతాము మాత్రము మున్సుపాల్టిలో డ్రాచేయిస్తున్నారని నంద్యాల జెడ్‌పిటిసి సభ్యులు, గోపవరము గోకులక్రిష్ణారెడ్డి అరోపించారు. శనివారము మద్యహ్నాము నంద్యాలోని తన కార్యాలయం మీడియా సమావేషము నిర్వహించారు. ఈసందర్భముగా గోకుల్‌రెడ్డి మాట్లాడుతూ స్థానిక ఎంఎల్ఎ అయన తండ్రి నిత్యము ప్రజల సొమ్ము ఒక్క పైసా తిన్న వాడిన కూడా ఊరు వదలి పోతామని గొప్పగా మీటింగులో చెబుతుంటారు మరి మున్సుపాల్టి మీరు చేస్తు దోపిడీ చూడండి మీ ఇంట్లో పనులు చేసేవారికి మీ సొంత డబ్బులు ఇవ్వకుండా మున్సుపాల్టిలో డ్రా చేసి ఇస్తున్నారని అరోపించారు.తన ఇంట్లో ఉన్న పని మనిషి ప్రసాదును మున్సుపాల్టి కాంట్రాక్టు ఉద్యోగిగా నియమించి ఈయనను అక్కడ ఉద్యోగము చేయించేది లేదు కాని తన ఇంట్లో సొంత పనులకు ఇంటి పనులకు వినియోగించుకుంటూ మున్సుపాల్టి సొమ్మునుఅడ్డంగా దోచుకుంటున్నారని అరోపించారు. ఇందుకు సంబందించిన వివరాలను ఎమ్మెల్ఎ ఇంట్లో పని చేస్తున్న ప్రసాదు ఐరీష్ ద్వారా మున్సుపాల్టి కార్యాలయం వద్ద హాజరు వేస్తున్న పోటోను అయన మీడియాకు చూపించారు. గత కొన్నేళ్లుగా నంద్యాల మున్సుపాల్టిలో శిల్పా కుటుంబము అదీనములో చిక్కుకుందని గోకుల్‌రెడ్డి అరోపించారు.ఇదే విదముగా నంద్యాల మున్సుపాల్టిలో చాలా మంది శిల్పా సన్నిహితులు మున్సుపల్ ఉద్యోగులుగా చెలామని అవుతున్నారని అరోపించారు. మరికొంత మంది వివరాలను సాక్ష్యాతలతో మున్సుపాల్టి ద్వారా చేస్తున్న అవినీతిని బయటపెడతానని గోకుల్‌రెడ్డి అరోపించారు. నంద్యాల మున్సుపాల్టిలో ఓ వార్డు కౌన్సులరు భర్త నిజాముద్దీన్ అడ్డదారిలో ఉద్యోగిగా కొనసాగుతున్నారని దానికి మీడియా వైరల్ చేసిన విషయాన్ని గోకుల్‌బయట పెట్టారు. నంద్యాల ప్రాంత ప్రజలు తమ కష్టము పన్నుల రూపములో చెల్లిస్తుంటే శిల్పాకుటుంబము అయన అనుచరులు అడ్డదారితో ప్రజల సొమ్మును అడ్డంగా దోచుకుంటున్నారని అరోపించారు. నంద్యాల మున్సుపాల్టిలో పెద్దఎత్తున అవినీతి జరుగుతున్న శాసన సభ్యులు చూస్తు ఊరకుంటున్నారని అరోపించారు.ప్రతిపక్షాలు అబివృద్ది జరుగలేదని అరోపిస్తే ఇదికాదా అబివృద్ధి అంటు ప్రజలకు తపుడు సంకేతాలు ఇస్తున్నారని అరోపించారు.మీరు తండ్రి కొడుకులు చేస్తున్న అవినీతిని ఒక్కోక్కటి బయటకు వస్తున్నాయని వాటిని చూసి ప్రజలు నవ్వుకుంటు దుమ్మెత్తి పోస్తున్నారని విమర్శించారు.అలాగే మున్సుపాల్టికి సంబందించిన రెండు ఎకరాల స్థలముకబ్జాకు గురి అవుతున్నా ఎంఎల్ఎ శోద్యము చూస్తున్నారని అన్నారు. నంద్యాల మున్సుపాలిట పరదిలో జరుగుతున్న తంతు భూకబ్జాల వెనుక ఎం ఎల్ఎ హస్తం ఉందనిగోకులక్రిష్ణారెడ్డి అరోపించారు. మీరు మీ ఇంట్లో ఉన్న వారికి పం చాలంటే మీ అస్థిని పంచండి ఇక్కడున్న పేదలు నిత్యము కూలీ నాలీ చేస్తున్నర రెక్కు లు ముక్కులు చేసుకుని పన్నులు కట్టితే అ సొమ్ములను తమ ఇంటి పని మనుషలకు అనుచరులకు దోచి పంచిపెడుతున్నారని అరోపించారుమీరు గతంలో నంద ఆయల్లో మొగోడు లేదని అన్నారు. మీ అమ్మ మొగుడు వచ్చాడు అన్నారు దానికి సమాదానము లేదు. అలాగే ఎవైన్సుషాపుల్లో మరాఈఉ చేస్తున్న వాటిని కూడా త్వరలో బయటపె డతా? మున్సుపాల్టిలో జరుగుతున్న అవినీతిపై త్వరలో 1000 మందితో మున్సు పాల్టివద్ద గాని ఎంఎల్ఎ ఇంటి వద్ద గాని మహాదర్నా చేపడుతానని గోకుల్ స్పష్టము చేశారు. ప్రజల సొమ్ము ఒక్క పైసా తిన్న తాము ఊరు వదలి పోతామన్నారు.కదా సార్లూ మరి ఇప్పుడు ఏమంటారు చెప్పండి మరీ అంటు ప్రశ్నించారు.